


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 9 జులై 2025 పేజీలు 8

## తప్పులు లేకుండా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పులు లేకుండా ఓటర్ జాబితాసిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జడ్చర్ల మండల కేంద్రంలోనీ డా. బి.అర్.అర్.డిగ్రీ కళాశాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు ,సూపర్ వైజర్లకు నిర్వహించిన జాతీయ శిక్షణ కార్యక్రమంలో వారికి కలెక్టర్ సూచన చేశారు. జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి ఈనెల 3 నుండి 11 వరకు బి.ఎల్.ఓ.లకు, సూపర్ వైజర్‌లకు శిక్షణ నిర్వహిం చేందుకు షెడ్యూల్ రూపొందించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలిం చాలని, ఓటర్ జాబితాలో నమోదు, మార్పులు, చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అర్హులైన ఓటర్‌లు జాబితాలో నమోదు, మార్పులు, చేర్పులకు ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. చేర్పు లు, పేరు మార్పుల కొరకు ఫారం 8వినియోగించాలన్నారు. తల్లిదండ్రులు 18 సంవత్సరంలు నిండిన తమ సంతానంకు ఓటర్ జాబితాలో నమోదు చేసి ఓటర్ గుర్తింపు కార్డు వచ్చేలా తమ వంతుగా గిఫ్ట్‌గా అంద చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ నర్సింగ రావు, ఎన్నికల డి.టి.మహబూబ్ అలీ,డి.టి.కిశోర్ బూత్‌లెవెల్‌అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- 78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్‌టు రిజర్వాయర్ ఏర్పాటు
- జంగమయ్యపల్లి ఏదుల చెరువుకు అనుసంధానం
- గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- కేఎల్ఐకి లింకు కెనాల్ ఏర్పాటు
- ఎల్లూరు పంప్ హౌస్ లోని మోటార్లను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి



### వనపర్తి నియోజకవర్గపరిధిలోని..

## ప్రతిఎకరాకు సాగునీరు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రానున్న కాలంలో వనపర్తి నియోజక వర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణబద్ధమై ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఎల్లూరు పంప్ హౌస్ వద్ద ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల మోటార్లను రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారా యణరెడ్డిలతో కలిసి మోటార్లను ప్రారంభించారు ఈసందర్భం గా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల వలన వనపర్తి నియోజకవర్గంలోని ఏఒక్క సాగునీరు అందడం లేదని ఏదుల రిజర్వాయర్కు సంబంధించి లింకు కెనాల్లు నేటి వరకు పూర్తి కాలేదన్నారు గత బిఅర్ఎస్‌నాయకులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల 90 శాతం పూర్తయిందని 10% పూర్తిచేస్తే సాగునీరు అందించవచ్చునని అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు ఏదుల రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజ కవర్గం పరిధి లోని కెఎల్ఐ కెనాల్‌కు లింకు కాలువలను ఏర్పాటు చేస్తే సాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని

మిగతా 2లో

## క్షయ వ్యాధి పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కాలేజ్/ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లోని ఆడిటోరియంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై జిల్లాలోని వైద్యాధికారుల ు, ఎం.ఎల్.హెచ్.పీలు,ఏ ఎన్ఎంలతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో క్షయ వ్యాధి, (టిబి) నివారణకు జిల్లాలో తీసుకుంటున్నటువంటి కార్యక్ర మాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధిని 2030 వరకు నివారించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం కొనసాగు తోందని తెలిపారు. మన జిల్లాలో ఉన్నటువంటి మొత్తం వనరబుల్ పాపులేషన్ (జనాభా) ను స్క్రీనింగ్ చేసిపది రకాల టీవీ లక్షణాలు అయినటువంటి దగ్గు, జ్వరము, చాతిలో నొప్పి, తెమడలో రక్తంపడ టం, నీరసం, రాత్రి పూట చెమటలు, బరువు తగ్గడం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం వంటి లక్షణాలున్న వారికి ఎక్స్ రే, తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. టీబీ ముక్త్ అభియాన్‌లో భాగంగా జిల్లాలోని వివిధ శాఖలు పంచాయతీ, విద్య, గ్రామీణ అభివృద్ధి, ఐసిడిఎస్, మున్సిపాలిటీ, మెప్మా శాఖల సమన్వయంతో ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా వైద్య సిబ్బందిని బృందాలుగా విభజించి తెమడ పరీక్షలను తీవ్రతరం చేయడం జరుగుతుందన్నారు. వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన కార్యక్రమం ద్వారా చికిత్స తీసుకున్నన్ని రోజులు ప్రతినెలకు 1000 రూపాయలు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ ఫర్ ద్వారా వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి డబ్బులు తో వారు పోషకాహార పదార్థాలను తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలను

మిగతా 2లో

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు , కె.టి దొడ్డి, మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, రాజారెడ్డి జెడ్పిటిసిలు రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ లు రామకృష్ణ నాయుడు, వీరన్న, పిఎసిఎస్ వైస్ చైర్మన్ విష్ణు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బజారి, ఆంజనేయులు మాజీ సర్పంచ్లు వెంకటేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శివరాం రెడ్డి, సిద్ధరామప్ప, తిక్కన శ్రీరాములు, నాగన్న, వెంకట రాములు, సత్యరెడ్డి, పార్టీ నాయకులు రామకృష్ణ రెడ్డి, డి.ఆర్ విజయ్, వెంకటన్న గద్వాల తిమ్మప్ప మోహన్ గౌడ్, నరసింహారెడ్డి, రాజాప్ప గౌడ్ ఆంజనేయులు, మహేశ్వర్ రెడ్డి భీమ్ రెడ్డి, మధు నాయకి, హనుమంతు రెడ్డి, రంగారెడ్డి, నరేందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, శేషాద్రి నాయుడు, హనుమంతు రెడ్డి, వెంకటేష్ గౌడ్, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఎకరాకు సాగునీరు

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే పేర్కొన్నారు త్వరలోనే నియోజకవర్గపరిధిలోని 78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అదేవిధంగా డి 8, %ఞ% 5 కాలువలను వెడల్పు చేసేందుకు నివేదికలు తయారు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ సర్వీసెస్ డే కేర్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలో వయోవృద్ధుల కొరకు ఒక మల్టీ సర్విస్ డేకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలను నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు .జిల్లాలో మల్టి సర్విస్ డే కేర్ సెంటర్ నిర్వహణ, సేవలు అందించ డానికై స్వచ్ఛంద సంస్థల నుం డి దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు తెలిపారు. 3సంవత్స రాల అనుభవం కలిగి డే కేర్ సెంటర్స్, వృద్ధాశ్రమాలు, చిల్డ్రన్ హోం, షెల్టర్ హోమ్స్ గతం లో నిర్వహించినవారికి ప్రాధాన్యత ఇవ్వబడుననీ తెలిపారు. ఇట్టి దరఖాస్తులకు గడువు ఈనెల 7 నుండి 14 లోపు దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తుతో పాటు సంభందిత ధ్రువ పత్రాలతో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పిం చాలన్నారు. పూర్తి వివరాల కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదిం చాలని సూచించారు.

## క్షయ వ్యాధి పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించాలని, ఒక రోజు ముందే ఆయా గ్రామాల్లో టామ్‌టామ్, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాలలో క్షయ వ్యాధి పరీక్షల నిర్వహణ, వ్యాధిగ్రస్తుల గుర్తింపు, వైద్య శిబిరాలలో చేసిన పరీక్షల వివరాల నమోదులో నారాయణ పేట జిల్లా పూర్తిగా వెనుక బడి ఉందని కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో అందరూ సమన్వయంతో గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి, క్షయ వ్యాధి పరీక్షలు చేసిన వారి వివరాలతో పాటు వ్యాధిగ్రస్తుల వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసి రాష్ట్రంలో మన జిల్లా పనితీరును మెరుగు పరచాలని ఆమె ఆదేశించారు. వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, విద్య, సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేసే క్షయ వ్యాధి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారం ద్వారా జిల్లా యంత్రాంగం కలిసి పనిచేసి నారాయణ పేటను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెన్సీ డాక్టర్ శ్రీ గణ, జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,మంగళవారం డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధి నిర్ధారణ కోసం సీవైటిబి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,ఇంతకుముందు టీబి వ్యాధికి చికిత్స తీసుకుంటున్న కుటుంబాలలో వ్యాధి సోకి ప్రమాదం ఉన్నందున అనుమానం ఉన్న వారికి ముందుగానే పరీక్షలు నిర్వహించి ముందస్తు చికిత్స అందించడం జరుగుతుందని,20 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, టీబి రోగులకు న్యూట్రిషన్ కిట్టు అందించడం జరిగిందని, టిబి వ్యాధిగ్రస్తులు ధూమపానం, మద్యపానంకు దూరంగా ఉండాలని,సరియైన పోషకాహారం తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది శ్రీనివాస్, రాఘవేందర్, శరభలింగం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిపై పెబ్బేరు కళాశాలలో అవేర్నెస్ క్యాలెండర్ విడుదల



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు ఈరోజు కళాశాల అధ్యాపకులు సిబ్బంది డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులతో కలిసి క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కౌన్సిలర్ సి కృష్ణయ్య ,హార్ట్ ఫుల్ నెస్ ప్రోగ్రాంలోని అంశాలు, మరియు డ్రగ్స్ అవేర్నెస్ పై విద్యార్థులకు వివరించడం జరిగింది. డ్రగ్స్ యువత జీవితం నాశనం చేస్తుంది, మారక ద్రవ్యాలు జోలికి వెళ్ళకూడదని, గంజాయికి, మత్తు పదార్థాలకు, ఎవరు కూడా బానిస కాకూడదని, అనవసరంగా ప్రాణాలు కోల్పోవద్దని, కొందరు వ్యక్తులు కల్తీకల్లు (ఆల్ఫా జోలం మరియు డైజో ఫార్మ్ ) తాగుతుంటారు అలా తాగిన వారు, దానికి బానిసలైన పౌరుల బాడీ పార్ట్స్, బ్రెయిన్, హార్ట్ , లివర్, కిడ్నీస్ ,లంగ్స్ ఎలా శరీర భాగాలు చెడిపోతాయో, ఎలా కల్తీకల్లుకు బానిసలైతే ఎలా ప్రాణాలు పోతాయో విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. మంచి ఆహారం తీసుకొని, మంచి ఆరోగ్యం కాపాడుకోవాలని విద్యార్థులు తెలియజేశారు, భావి భారత పౌరులైన మీరు ఎవరు కూడా వీటి డ్రగ్స్ జోలికి వెళ్ళకూడదు అని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ కు బానిసై, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, దొరికే వారి వివరాలు ఉన్న, అమ్ముతున్నారని వారి సమాచారం ఉంటే బాధ్యతాయుతమైన పౌరులుగా, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. మంచి ఆరోగ్యం , మంచి అలవాట్లపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. డ్రగ్స్ క్యాలెండర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి , స్టూడెంట్ కౌన్సిలర్ సి కృష్ణయ్య , అధ్యాపకులు , జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, రవీందర్ , జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, శిల్ప, బోధనేతర సిబ్బంది కరుణాకర్, వెంకటేష్, మధు, వెంకట్ రాములు, వేణు, ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు.

## ప్రభుత్వం తెస్తున్న రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందా

### - బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** బీసీరిజర్వేషన్‌ల కోసం రాష్ట్ర ప్రభుత్వం తెస్తామంటున్న జి ఓ కు చట్టబద్ధత ఉంటుందా అని బిసి సేన జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన బీసీ జాగృతి సేన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం శాతంరిజర్వేషన్ల నుపెంచడానికి ప్రస్తుతం ఉన్న జీవోను సవరణ చేసి నూతన జీవో అమలుద్వారా రిజర్వేషన్లను పెంచు కునే వెసులు బాటు ఉంటుందని,న్యాయనిపుణులు సలహా ఇచ్చారని ఈనెల 10 తారీకున మంత్రివర్గ సమావేశంలో జిఓ అమలు సాధ్యసాధ్యాల చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం వలన అది సాధ్యం అవుతుందా అనే అనుమానం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విధించిన గడువు ముగింపు కు వారం రోజులు మాత్రమే ఉండడం వల్ల ప్రభుత్వం హడావిడి చేస్తుంది తప్ప ప్రత్యేక జీవో 50 శాతం సీలింగ్ విధానానికి అతీతమేమి కాదని అన్నారు. చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండలఅధ్యక్షులు గొడుగు నర్సిములు, కార్మికవిభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు బీమ్ రాజ్, కట్ట మురళి,మండలవర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, శివశంకర్, మండలకార్యదర్శి రఘు, శివ రాములు, పట్టణప్రధాన కార్యదర్శి వెంకటేష్,రంగయ్య, మహేష్, జంగయ్య, మధుసూదన్, కృష్ణయ్య, తదితరు పాల్గొన్నారు.

## పదేళ్లలో నియోజకవర్గాన్ని విస్మరించారు మాజీ ఎమ్మెల్యే మతిభ్రమించి మాట్లాడుతున్నారు

### - విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతల ఆగ్రహం



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిని అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ సుధాకర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మాజీ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని వారు దుయ్యబట్టారు .గత ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి సొంత డబ్బులను ఖర్చు చేసిన సర్పంచులకు బిల్లులు కూడా ఇవ్వలేదని వారి ఆస్తుల అమ్ముకొని అప్పులు కట్టుకున్నారని, మాజీ ఎమ్మెల్యే మాత్రం తాను నిర్మించిన ప్రాజెక్టులు, చెక్ డ్యాముల బిల్లులు మాత్రం పూర్తిగా తీసుకున్నారని, సర్పంచులను మాత్రం బిచ్చగాళ్లగా మార్చారని వారు విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాభిమానం ఉన్నవాళ్లే గెలుస్తారని దీనిపై అవగాహన లేకుండా మా ఎమ్మెల్యేను గప్లత్ అనడం మాజీ ఎమ్మెల్యే కు సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత నెలలోనే కోయిల్ సాగర్ కు ఉంద్యాల ఫేస్- 1 నుంచి పంపుల ద్వారా దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు నీటిని విడుదల చేశారని రైతు సంక్షేమానికి ప్రజాప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వారు గుర్తు చేశారు.10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని ఈ 18 నెలల్లో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పైకి ఎలిమినేటర్ కారిడార్ నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, జాతర మైదానంలో 32 లక్షలతో నీటి నిల్వ సంపును నిర్మించామని, 60 కోట్ల అభివృద్ధి పనులకు గాను ప్రతిపాదనల ను పంపించారని నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతూ మా ఎమ్మెల్యే జిఎంఆర్ ముందుకు సాగుతున్నారని వారు తెలిపారు .ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రతిరోజు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తున్న మా ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే విమర్శించడం మానుకోవాలని అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో పనిచేస్తుందన్నారు . మరో మారు మా ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే విమర్శలు చేస్తే ఊరుకోమని అడుగడుగునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు ప్రతాప్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఎస్ వెంకటేష్, మాజీ కోఆప్షన్ మహమూద్, గంజి బాలరాజ్, మొగిలన్న ,జాకీర్ ,వజీర్ బాబు, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్, గూడూరు శేఖర్, అశోక్, అహ్మద్, పెంటన్న, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపర్తి గ్రామ వాసికి డాక్టరేట్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన నాగరాజు చారి కి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టర్ రేట్ పొందారు లోకస్ ఆఫ్ కంట్రోల్ పై పొదుపు పెట్టుబడి అలవాట్లు ప్రభావం ప్రభుత్వ ఉపాధ్యాయులపై ప్రత్యేక పరిశీలన అనే అంశంపై ప్రొఫెసర్ కృష్ణ కుమార్ పర్యవేక్షణలో సమర్పించిన గ్రంథానికి ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రకటించారు అంతర్గత బాహ్య లోకస్ ఆఫ్ కంట్రోల్ కలిగిన ఉపాధ్యాయులు పెట్టుబడి విధానాల తేడాలను ఆర్థిక నిర్ణయాలపై లోకస్ ఆఫ్ కంట్రోల్ ఏ విధమైన ప్రభావం చూస్తుందో అర్థం చేసుకోవడం ఈ పరిశోధన ముఖ్య ఉద్దేశం అని డాక్టరేట్ పొందిన నాగరాజు ఆచారి తెలిపారు ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు తాను విద్యాభ్యాసం గ్రామంలో ప్రాథమిక విద్య గోపాల్పేట హైస్కూల్లో ఉన్నత విద్య వనపర్తి లో జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించినట్లు తెలిపారు జిల్లాఅనంతపూర్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి తిరుపతిలో ఎంఫిల్ డిగ్రీ పూర్తి చేసినట్లు వివరించారు ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ సబ్జెక్టులో డాక్టరేట్ పొందినట్లు పేర్కొన్నారు తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు రామలక్ష్మమ్మ మాధవచారి అని వారు కష్టపడి చదివించినట్లు తెలిపారు ప్రొఫెసర్ కృష్ణ కుమార్ చూపించిన మార్గదర్శకత్వం అంకిత భావం నా పరిశోధన పూర్తి చేయడానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు




**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండల మహిళా సమాఖ్యలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ సమాఖ్య అధ్యక్షురాలు లలితమ్మ,గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మహిళా సంఘాల సామాజిక ఆర్థిక అంశాలపై సూచనలు ఇవ్వడం జరిగింది. సమాఖ్య భవిష్యత్తు కార్య చరణ ప్రణాళికపై అవగాహన కల్పించడం జరిగింది.

## నేడు పేటలో ఎమ్మెల్యే చిట్టెం పర్యటన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ఈ నెల 9న నియోజకవ ర్గంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తారు. ఉదయం 10:00 గంటలకు నారాయ ణపేట మండలం అప్పక్ పల్లి గ్రామంలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి,మెడికల్ కాలేజ్ దగ్గర ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొంటారు. 11:30 గంటలకు దామరగిద్ద మండ లం గడిమున్కన్ పల్లి గ్రామం లో మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3:00 గంటలకు నారాయణపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కోయిలకొండ మండ లానికి చెందిన ఐకేపీ అధికా రులతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష సమా వేశంలో పాల్గొంటారు. నాయ కులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అందరూ పాల్గొనాలని కోరారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 10లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్ రెడ్డి పల్లి గ్రామంలో రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద 10 లక్షల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రంలో లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పెరుమాళ్ళు, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మాజీ వార్డు మెంబెర్ టీ మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, అశోక్ గౌడ్, బాలరాజ్, బోయిని తిపన్న, మండల ఓబీసీ అధ్యక్షులు శివకుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు. ఇట్టి నిధులు కేటాయించిన ఎంఎల్ఏ డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

# వనవాసి కళ్యాణ పరిషత్ విద్యార్థులకు ముందస్తు వైద్య పరీక్షలు

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తారా సింగ్**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వనవాసి కళ్యాణ పరిషత్ మల్లికార్జున విద్యార్థి నిలయంలోని విద్యార్థులకు ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని అచ్చంపేట డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తార సింగ్ తెలిపారు మంగళవారం మల్లికార్జున విద్యార్థి నిలయంలో 24 మంది విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు చికిత్స అందించారు వర్షాకాలంలో దోమ కాటు వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా కలుషిత నీరు ఆహారం ద్వారా వ్యాపించే టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు తదితర వ్యాధుల నివారణ చర్యల గురించి అవగాహన కలిగించారు ముఖ్యంగా చేతుల పరిశుభ్రత మరుగుదొడ్డి వెళ్లిన తర్వాత ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని, శుభ్రమైన త్రాగునీరు తాగాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తీసుకోరాదని విద్యార్థులకు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ తార సింగ్ అవగాహన కల్పించారు తదనంతరం వంట రూమ్ లోని వండిన ఆహార పదార్థాలను, పరిశుభ్రతను పరిశీలించారు. ఆహారం వండే వారికి వంట చేసి ఏమిుంది ఆహారం వడ్డించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సూచనలు చేశారు కార్యక్రమంలో సిద్ధాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, పీఎం జన్మన్ వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, పి హెచ్ ఎన్ బాలేశ్వరమ్మ, స్టాఫ్ నర్స్ అనిల్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ గోపాల్ శ్రావణ్ పర్యవేక్షకులు హనుమంతు ఏఎన్ఎంలు అలివేల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ ఇళ్లను కేటాయించంలో నిర్లక్ష్యం చేస్తున్నరు, అసలైన వారికే ఇండ్లు మంజూరు చేయాలి

**- తిరుపతి నాయక్ డిమాండ్**



**రేవల్లి మేజర్‌న్యూస్:** కేశంపేట్ కొత్త తాండ, పత తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీ ఇళ్లను కేటాయించంలో నిర్లక్ష్యం చేస్తున్నరు, దీనిని అధికారులు చూసి సరైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మూర్చ రాష్ట్ర నాయ కులు తిరుపతి డిమాండ్ చేయడం జరిగింది. కేశంపేట్ కొత్త తండాలో సభావత్ అలివేల భర్త పేరు విజయ్ అనే లబ్ధిదారులు వారికి అన్ని( ఇల్లు, భూమి, వాహనాలు) ఉన్నాయి, అయినా వారికి ఇందిరమ్మ ఇల్లు ఎలా కేటాయిస్తారని భారతీయ జనతా పార్టీ గిరిజన మూర్చ శాఖ డిమాండ్ చేస్తుందని, దీనికి వెంటనే ఆపాలని లేకపోతే ఈ విషయం ను కలెక్టర్ దగ్గర వెళతుందని, అన్ని ఉన్న వారికి ఇల్లు మీరు ఎలా కేటాయిస్తారని కేశంపేట్ కొత్తతండా పాత తాండ గ్రామపంచా యతీలో ఇల్లు లేని వాళ్లు, భూమిలేని వాళ్ళు, ఆస్తి లేనివాళ్లు చాలామంది ఉన్నారు. ప్రజాపాలనలో మీకు ఇల్లు వస్తుందని సర్వేలో భరోసా ఇచ్చి, ప్రజాపాలనలో ఒక పత్రం కూడా ఇవ్వడం జరిగింది. అవన్నీ మర్చిపోయి ఇందిరమ్మ కమిటీ అని ఒక కమిటీ చేసిన వారు చేసిన అనైతిక పనుల వల్ల ఇంద్రమ్మ ఇల్లు వస్తుందని ఎప్పుడూ కూడా బీద పరిస్థితి వాళ్ళు అనుకోలేరు, ఎవరైతే ఇల్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఇందిరమ్మ కమిటీకి డిమాండ్ చేయడం జరిగింది. ప్రజాపాలనలో ఏమని రాసిందంటే భూమి లేని వాళ్లకు ఇల్లు లేని వాళ్లకు ఆస్తులు లేని వాళ్లకు బండ్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఉండదని చెప్పడం జరిగింది.కావున అధికారులు స్పందించి అసలైన లబ్ధిదారులకు కేటాయించాలని, లేకపోతే దీనికి పై అధికారులకు కలెక్టర్ దగ్గర మేము తీసుకోవాల్సి వస్తుందిదీనికి భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నమని తిరుపతి నాయక్ చెప్పారు.

# రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపన్న గౌడ్ డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలి. జాతీయ పార్టీ పిలుపుమేరకు మంగళవారం నారాయణపేట మండలం లోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం రైతుల కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఫసల్ భీమా యోజనతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నా రు. అబద్ధపు హామీలతో అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయ లేదని, అన్నారు. రైతు భరోసా సైతం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే వేసిందని తర్వాత వేయదని అన్నా రు.కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ప్రతి సంవత్సరం 3విడుతలు రైతుల అక్కౌంట్ల లోకి డబ్బులు వేస్తుందని చెప్పారు. ఎరువుల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని కృత్రి మ కొరత సృష్టించి రైతులను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. ఖరీఫ్ సీజన్ కు ముందు అన్ని రాష్ట్రాలు ఎరువుల కొరకు వారికి ఎంత అవసరమో ఇండెంట్లు ఇస్తా రని ఎలాంటి ప్రణాళికలు



లేని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నాం చేసే ప్రయ త్నం చేయడం సరికాదన్నా రు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయ కులు తిరిగే పరిస్థితి లేదన్నా రు. రైతులకు ఇస్తామన్న 500 బోనస్ వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశా రు.ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ ,రాష్ట్ర కార్య దర్శి గోవర్ధన్ గౌడ,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పగ డాకుల శ్రీనివాసులు, మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామ య్య గౌడ్,సింగారం మాజీ సర్పంచ్ నాగిరెడ్డి,బిజెపి జిల్లా నాయకుడు కే.బాల్ రెడ్డి,మం డల బిజెపి మాజీ అధ్యక్షుడు సాయిబన్న, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గణప శ్రీనివాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మంజూరు

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని అన్ని గ్రామాల మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు జరిగిందని ఏపీఎం కృష్ణవేణి వెల్లడించారు. మంగళవారం అమరచింత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వెంకటమ్మ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఎం కృష్ణవేణి మాట్లాడుతూ బ్యాంకులో మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో 40 వేల రూపాయలు జమ అయినందుకు మహిళా సంఘాల సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఒక్కొక్క సంఘానికి 20 లక్షల రూపాయలు రుణాలు ఇచ్చుటకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చావని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు జీవిత బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని, ప్రధమ ప్రమాదవశాత్తు మరణించినట్లయితే ఆ కుటుంబానికి 10 లక్షల ఇన్సూరెన్స్ ఉందని, సాధారణ మరణం పొందినట్లయితే రెండు లక్షల బీమా సౌకర్యం కల్పించిందని తెలిపారు. మహిళా సంఘాలలో సభ్యులందరూ తమ బ్యాంకు ఖాతాలలో తప్పకుండా




పొదుపు చేసి, బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని సభ్యులకు కృష్ణవేణి సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు బిసన్న, తిరుపతమ్మ, అకౌంటెంట్ కవిత, కంప్యూటర్ ఆపరేటర్ నిజాం, వివో ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

## గౌనాల మారెమ్మ ఆలయంలో ఘనంగా నుతన విగ్రహాల ప్రతిష్ట



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జాతియ రహదారి ప్రక్కన ఉన్న మహిమాన్విత పురాతన గౌనాల మారెమ్మదేవి ఆలయంలో మంగళవారం ఆటో కార్మిక యూనియన్ నాయకులు, మరియు హౌసింగ్ కాలనీ వాసులు వర్కుర్ నరేష్ పుంజ నూరు మహాదేవ్ సహకారంతో నుతన విగ్రహల ప్రతిష్టాపన చేశారు. పూజారి వాకిటి వెంకటయ్య పూజలు నిర్వహించి నూతన విగ్రహాలను అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు, నూతన విగ్రహాలను భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్‌ల పంపిణి



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో జన సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ స్కూల్‌లలో చదివే విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఫౌండేషన్ అధ్యక్షులు దేవరకద్ర బాలన్న సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్ పర్సన్ లోక్నాథ్ రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, మరియు జన సురక్ష ఫౌండేషన్ సభ్యులు మనీ వర్ధన్ సాగర్ పాల్గొన్నారు. చెన్నారం గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్మ,ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లలో కలిపి మొత్తం 180 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమము నిర్వహించడం వలన పేద విద్యార్థులకు ఉపయోగం కలిగిందని, స్కూల్ హెడ్మాస్టర్ కేశవులు వారి ఉపాధ్యాయ బృందం ప్రశంసించడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమనికి వచ్చినటువంటి వక్తలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ పలు సూచనలు చేశారు, వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. మాజీ హిందూ వాహిని రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాసులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ భాస్కర్, చెన్నారం గ్రామం యువకులు భాను ప్రసాద్, సాయి శంకర్, కమ్మరి భాస్కర్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటిఎం సమావేశం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో పీటీఎం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉమాదేవి, హెచ్ఎం జ్యోతి ,ఉపాధ్యాయులు శంభులింగం , కనకప్ప , అమృత తిప్పన్న బాలరాజు, విజయ లక్ష్మీ, రమాదేవి సిద్దేశ్వరి పిడి రత్నం మల్లికార్జున్‌లు పాల్గొన్నారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు దశదిశ మార్గదర్శకాలు స్కూలు యొక్క నియమ నిబంధనలు విద్యార్థులు బడికి సక్రమంగా వస్తున్నారా లేదా, ఇంటిదగ్గర చదువుతున్నారా, హొం రైటింగ్ చేస్తున్నారా తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ ఉండాలని చెప్పారు. ప్రభుత్వము ఉచిత పుస్తకాలు, ఉచితనోట్ బుక్స్, బట్టలు, మధ్యాహ్న భోజనము అందజేస్తున్నారు. బీద విద్యార్థులు ప్రభుత్వం యొక్క పథకాలు మనము వినియోగిస్తు న్నట్లుగానే, పాఠశాలలను కూడా బలోపేతం చేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు.

## మద్దిమడుగు హుండీ ఆదాయం 38 లక్షల 27 వేల 580 రూపాయలు



**పదర. మేజర్‌న్యూస్:** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నాడు ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్. దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ సమక్షంలో హుండీ లెక్కించగా 38 లక్షల 27 వేల 27 వేల 580 రూపాయలు రెండు కిలోల 310 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాము నాయక్ ఆలయ కార్యనిర్వాణా అధికారి రంగాచారి తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు సుబ్బదాస్. ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని భవిత పాఠ శాలను మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు. ఐఈఅర్‌పి టీచర్లు విజయలక్ష్మి, సునితలను భవితలో జరిగే స్పీచ్ థెరపీ,ప్రత్యేక విద్య,లివింగ్ థింగ్స్ టి ఎల్ యం, పిజియో థెరపీ గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ రోజు జరిగిన ఫిజియోథెరపి గురించి పిజియోథెరపిస్టును, పిల్లల తల్లిదండ్రులను భవితలో జరిగే కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమములో ఎం ఈ. ఓ.మంజుల, తహసీల్దార్ నర్సింగ రావు ,తదితరులు ఉన్నారు.

**మహిళ శక్తి సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్:** జడ్చర్ల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జడ్చర్ల ఎం.పి.డి. ఓ కార్యాలయం లో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా శక్తి సంబరాలు ఈ నెల 12 నుంచి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో జిల్లా ఇన్చార్జి మంత్రి ,శాసన సభ్యులు సూచనలు సమన్వయంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం లో బాగంగా మంగళవారం జిల్లాలో అన్ని మండలం లలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. మండల మహిళా సమాఖ్య నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ఫ్ ఆద్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ బ్రాంచ్ సేవలపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

### - వినతిపత్రం సిద్ధం చేసి ఇన్స్పెక్టర్‌కు వాట్సాప్ ద్వారా పంపిన గ్రామ యువత



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట, ఉప్పునుంతల మండలం గ్రామీణ ప్రాంతాల్లో పోస్ట్ బ్రాంచ్ సేవలపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది. ఉప్పునుంతల మండలంలోని కొన్ని గ్రామాల్లో సకాలంలో ఉత్తరాలు అందకపోవడం, కొందరికి చెందాల్సిన పోస్టులు ఇతరులకు చేరడం వంటి విషయాలు ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయి. ఈ విషయంలో గ్రామ యువత ముందుకొచ్చి, పోస్ట్ బ్రాంచ్ లో కొనసాగుతున్న పనిచర్యలపై రాతపూర్వకంగా వినతిపత్రం సిద్ధం చేశారు. గ్రామస్థుల సంతకాలతో కూడిన ఈ వినతిపత్రాన్ని వారు జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్‌కు వాట్సాప్ ద్వారా పంపించారు. వినతిపత్రంలో చందాపూర్ పోస్ట్ బ్రాంచ్ ఆఫీసర్ ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిర్లక్ష్యానికి కారణమైనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకొని, పోస్టల్ సేవలు నాణ్యంగా అందేలా పర్యవేక్షణ మరింత కఠినంగా చేయాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఈ రకమైన నిర్లక్ష్యం సరిగా లేదని, తమకు వచ్చే ముఖ్యమైన సమాచారం ఆలస్యం కావడం వల్ల నష్టాలు కలుగుతున్నాయని వాపోయారు. ఇది ప్రభుత్వ యంత్రాంగం నిష్క్రియతనానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ప్రజల ఈ ఆవేదనను అధికారులు గుర్తించి వెంటనే స్పందించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ప్రజా సేవలపై భరోసా కోల్పోకూడదని, పాలనా వ్యవస్థ ఆ సమస్యలపై తక్షణమే జిల్లా పోస్ట్ ఇన్స్పెక్టర్ వెంటనే స్పందించాలనీ వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లోకి వస్తున్న ఉత్తరాలు చందాపూర్ పోస్ట్ ఆఫీస్ అధికారి ఒకరి ఉత్తరాలు మరొకరికి ఇస్తూ గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. జిల్లా పై అధికారుల స్పందించి పూర్తి విచారణ జరిపించి ఉత్తరాలు ఆలస్యం కాకుండా ఎవరి ఉత్తరాలు వాళ్లకే అందే విధంగా చర్యలు తీసుకొని పోస్ట్ ఉత్తరాలు పక్క తోవ పట్టకుండా చర్యలు తీసుకొని పూర్తి విచారణ చేపట్టి నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టరిస్తే చర్యలు తీసుకోవాలని కోరారు.

# పంచాయతీ కార్యదర్శులు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామస్థాయిలో పూర్తిగా అమలు చేసి,ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు,ప్రజా ఫిర్యాదుల విభాగం, సిబ్బంది,పెన్షన్ల మంత్రిత్వశాఖ సహకారంతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం,గ్రామసభలపై ప్రతీ మండల నుంచి ఇద్దరు చొప్పున పంచాతీయ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత ముఖ్యమైందని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే, కార్యదర్శి ప్రజలతో బలమైన అనుబంధాన్ని నెలకొల్పి,వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుంటూ నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామస్థాయిలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం, ప్రజలకు అందాల్సిన సేవలు, అభివృద్ధి పనులు గ్రామసభల ద్వారానే చర్చించబడాలని,అవి పారదర్శకంగా జరగాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హుల వరకు చేరేలా చూడాలని సూచించారు.సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి ముఖ్యమైన సాధనం అని పేర్కొన్నారు. ప్రజలెవరికైనా ప్రభుత్వ పనులు, పథకాల వివరాలు తెలుసుకునే హక్కు ఉందని, అందువల్ల పంచాయతీ కార్యదర్శులు తమ వద్ద ఉన్న సమాచారాన్ని పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ స్థాయిలోని ఇతర సంఘాలతో కలిసి పని చేస్తే అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కార్యదర్శులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో నాగేంద్రం,మాస్టర్ ట్రైనర్ రిటైర్డ్ డీపీవో కృష్ణ, శిక్షణ రీజినల్ మేనేజర్ డా.హన్మంతు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంఖ్య పెంచాలని తహసీల్దార్‌కు వినతి పత్రం




**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంఖ్య పెంచాలని, అర్హత కలిగిన వారందరికి ఇండ్లు ఇవ్వాలని కోరుతు అడ్డాకుల లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారు శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడాన్ని కేవీపీఎస్ స్వాగతం పలుకుతున్నదని, అర్హులను ఎంపిక చేసే సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన నిభందనలను పాటించాలని, అడ్డాకుల మండల కేంద్రంలో 46 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా, అందులో దళితులకు కేవలం నలుగురికి మాత్రమే వచ్చాయని ప్రభుత్వం ప్రకటించినా నిబంధనల ప్రకారం, కేవలం మండల కేంద్రంలోనే 30 మందికి పైగా ఉన్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్య రాజు, సీ ఐటీ యు కిల్లి గోపాల్, రాష్ట్ర ,జిల్లా ఉపాధ్యక్షులు మునగల శెట్టి బాలరాజు, జిల్లా నాయకులు మనోహర్, మండల నాయకుడు పాతిరి నాగవర్ధన్, మునగల శ్రీకాంత్, శాఖాపూర్ చెన్నకేశవులు, ఆంజనేయులు, గుడిబండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 25 డిమాండ్‌లు బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులకి వినతి పత్రం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డికె. బంగ్లా లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామి లు తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం వికలాంగుల పెన్షన్ లు 4000నుండి 6000వరకూ మరియు తీవ్రమైన అంగవైకల్యం గల వారికి 15000 పెన్షన్ లు తక్షణమే అమలు చెయ్యాలని ఆలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలలతో పాటూ రాజకీయ రిజ్వేషన్లు ఇవ్వలనే డిమాండ్‌తో పాటు 25 డిమాండ్‌లు బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతియ నాయకులు బీకే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత పథకాల గురించి అవగాహన



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న లింగంపల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వేపూరు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు సామాజిక భద్రత పథకాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో, ప్రొసిడింగ్ అధికారి రవికుమార్, ఫైనాన్సియల్ లిటార్సీ కౌన్సిలర్ సురేష్, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ బ్యాంకు నుంచి పొందే పలు ప్రయోజనాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పలు రకాల బెనిఫిట్స్ ప్రజలకు అందుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రజలు ,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

## - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కంటి సమస్యలను నిర్లక్ష్యం చెయ్యొద్దని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ గార్డెన్ లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం నాలుగవ రోజు విజయవంతమైంది. 28 మందికి కంటి శుక్లాల సర్జరీ వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు, నాలుగవ రోజు 800 మంది కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు, అందులో 550పైగా కంటి పరీక్షలు నిర్వహించారు, 350 పైగా ఉచిత కంటి అద్దాలను పంపిణి చేశారు,30 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శిబిరాన్ని సందర్శి పేషంట్లతో మాట్లాడారు, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనిషి శరీరంలో నేత్రాలు ముఖ్యమైన భాగమని, వాటిని నిర్లక్ష్యం చేయొద్దని, ఎలాంటి కంటి సమస్య ఉన్న పరిష్కారం చూపెదిశగా కంటి వైద్య శిభిరం సేవలు కొనసాగుతున్నాయన్నారు, గత నాలుగు రోజుల నుండి దాదాపు 3000 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శిచారని,2200 మందికి కంటి పరీక్షలు నిర్వహించండం జరిగిందన్నారు, 120 మందికి పైగా పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లు ఎంపిక చేయడం జరిగిందని,వీరితో పాటు దాదాపు 1300 మందికిపైగా ఉచితంగాకంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని సుంకిరెడ్డి తెలిపారు, వచ్చే ఆదివారం వరకు ఉచిత వైద్య కొనసాగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సంకిరెడ్డి కోరారు, ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, యూసఫ్ బాబా, గణేష్, యాదయ్య, రమేష్ నాయక్, శేఖర్, రాఘవేందర్, శ్రీపతి, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలి

## - యంఈఓ అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని యంఈఓ అనిల్ గౌడ్ అన్నారు.మంగళవారం పీఎం ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యంఈ ఓ అనిల్ గౌడ్ హాజరై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.విద్యార్థిలు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలి అంటే తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర కూడ ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను అన్ని విషయాలను గమనిస్తూ వారి యొక్క భవిష్యత్తు, ఎదుగుదలకు,ఎల్లప్పుడూ ఆలోచించి, నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రులకు ఎంతైనా ఉందని అన్నారు.బాల్యంలోనే విద్యార్థులకు మంచి అలవాట్ల పట్టుదల ఒక క్రమశిక్షణ, అన్ని రంగాలలో విద్యార్థి ముందుకు రావాలి అంటే ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాలలో అందరూ హాజరై తమ దైన కర్తవ్యం గా తమ పిల్లలను తల్లిదండ్రులు విద్యార్థులను ఉపాధ్యాయులు చూసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో మహదర్శకం చైర్మన్ చంద్రకళ, ఉపాధ్యాయులు నాగార్జున, శంకరయ్య, ఆంజనేయులు, రాజగోపాల్, రత్న వీణ, కృష్ణవేణి, లక్ష్మణ్, హాస్టల్ వార్డెన్లు,యం.డి బాబు, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్

## - ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్

## - జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వైయస్సార్ జయంతి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** వైఎస్ రాజశేఖరరెడ్డి తన హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం వైయస్సార్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి ఎన్నో చారిత్రాత్మకమైన పథకాలు తెచ్చి తెలుగు ప్రజల సంక్షేమం కోసం కృషిచేశారన్నారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉన్నత వర్గాలకు పరిమితమైన ఇంజినీరింగ్, మెడికల్ లాంటి కోర్సులను నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు చెల్లించి ఎందరినో ఇంజినీ ర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ, పేద విద్యార్థులకు ఫీజు రీయంబ ర్సుమెంట్, పేదలకు ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు.. కార్యక్రమంలో డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్ అహ్మద్ , నాయకులు కంచిమి లక్ష్మణ్, గులాం జహీర్, పీర్ సాదిక్, బాలస్వామి, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలో గాధిర్యాల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఉపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్య అందుతుందని అన్నారు. హెచ్ఎం. మహేశ్వర్ మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాల దీటుగా ప్రతి సబ్జెక్టులో తగిన అర్హతులు మంచి అనుభవమున్న ఉపాధ్యాయులతో అన్ని ప్రభుత్వపాఠశాలలో బోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు ఆటస్థలం మధ్యాహ్న భోజనం పౌష్టిక ఆహారం గురించి తెలిపారు పాఠశాలకు గత సంవత్సరం కంటే ఈసంవత్సరంలో 37,మంది కొత్తగావచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు హెచ్ఎం.మహేశ్వర్ అభివందనాలు తెలియజేశారు.పాఠశాల విద్యార్థుల మొత్తంసంఖ్య 109 .మంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నట్లు హెడ్మాస్టర్, మహేశ్వర్ తెలిపారు. పంచాయతీ సెక్రటరీ హాజీ, ఉపాధ్యాయుడు రాములు, వెంకటేష్ ,టీచర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
9 జులై 2025

## కాంగ్రెస్ కార్యకర్త బిల్డింగ్ కృష్ణయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి....

## మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం...

## రూ : 10 వేల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే...



**పెద్దమందడి మేజర్ న్యూస్** : పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వెల్డింగ్ కృష్ణయ్య సోమవారం రాత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రమాదానికి గల కారణాలను స్థానిక ఎస్సై శివకుమార్ అడిగి తెలుసుకున్నారు మృతుడి కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తక్షణ సహాయంగా పది వేల రూపాయలను కుటుంబ సభ్యులకి అందజేశారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా"ను విజయవంతం చేయాలి: భరత్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్** : తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జూలై 12న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన "మహా ధర్నా"ను విజయవంతం చేయాలని జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి వినోద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, ఆర్గనైజర్ సెక్రెటరీ సూగూరు సుభాష్ ,సహాయ కార్యదర్శి రవి సాగర్ ,మహేందర్, శ్రీహరి, ధర్మ , శ్రవణ్ , రఘు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి గుండెల్లో నిలిచిన మహానుభావుడు డా వైయస్ రాజశేఖర్ రెడ్డి



**చిన్న చింతకుంట.మేజర్ న్యూస్** : ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్ల మర్రి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి నీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్ల మర్రి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుపేద గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకోవడం జరిగిందన్నారు పాదయాత్రలతో ప్రతి అడుగు ప్రజల కోసం వేసి వారి బాధలను తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పాలనాను అందించి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత రాజశేఖర్ రెడ్డి అన్నారు ఆయన చూపిన మార్గం లోనే ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి దేవరకద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వెంకటేష్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమూద్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు గౌడ్ కార్యదర్శి జి .ప్రతాప్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి ప్రదీప్ రెడ్డి జాకీర్ ఎస్ శేఖర్ వజీర్ బాబు గుండమ్మ ఎస్ జయరాజ్ ఎస్ శ్యామ్ సన్ ఎండి గౌస్ చాకలి అశోక్ ఎల్. ఎం. రాజు హెూటల్ బాలరాజ్ అభిబ్ హరీష్ పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### - డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసులు



**అమరచింత, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలకు డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో ఆశాదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధి, పురపాలక లోని ఆశా కార్యకర్తలు ప్రతిరోజు ప్రజల యొక్క జ్వర సర్వేను నిర్వహించాలని, గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు రక్తహీనత గుర్తించి వైద్యాధికారి దగ్గరకు తీసుకువచ్చి రక్త పరీక్షలు చేయించేటట్లు ఆశా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల ప్రసవాల సంఖ్యను పెంచేటట్లు చూసుకోవాలని, చిన్నారులకు సమయానికి వ్యాధి నిరోధక టీకాలు వేయించేటట్లు చర్యలు తీసుకోవాలని డాక్టర్ శ్రీనివాసులు ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. గ్రామాలలో అసంక్రామిక వ్యాధిగ్రస్తుల,టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి టార్గెట్ ను సకాలంలో పూర్తి చేయాలని ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, డిడిఎం వెంకటకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ మానస, ఫయాజ్ అహ్మద్, సిహెచ్ఓ. సురేష్, సూపర్వైజర్స్ సురేందర్ గౌడ్, ఆదిలక్ష్మి, సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేయాలి

### - ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలి.
### - భూ పరిపాలన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** : ఓటరు జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని భూ పరిపాలన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బి ఎల్ వో లకు సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బిఎల్ఓ శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ బిఎల్ఓ లకు ఓటరు జాబితా పై పలు సూచనలను చేశారు.ఓటర్ జాబితాలో ఫామ్ -6, ఫామ్- 8 లపై బి ఎల్ వో లకు అవగాహన కల్పించారు.ఓటరు జాబితాలో పేర్లు తప్పుగా రావడం, మరణించిన వారిని తొలగించడం ,ఓటరు బదిలీలపై బూత్ లెవల్ అధికారులు సమగ్రంగా విచారించి ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె.ఎల్లన్న, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ ఐ లు తిరుపతయ్య, మహమ్మద్ అమీర్ బి ఎల్ ఓ లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిన నేత వైఎస్ఆర్

### - మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్
### - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ చౌరస్తా నందు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆదేశానుసారం వైఎస్ఆర్ విగ్రహాన్నికి మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్,ఓబిసి సెల్ అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్మెంట్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు వైఎస్ఆర్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు,పావలావడ్డీ కే రుణాలు, జలయజ్ఞం సహా ఎన్నో పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి,తన పాదయాత్రతో 2004లో ఇండియన్ కాంగ్రెస్ ని అధికారంలోకి తెచ్చి,పథకాలతో 2009లో రెండవసారి సీఎం అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘాల ద్వారా నిధులు మంజూరు చేయించాలి

### - అడిషనల్ కలెక్టర్‌కు చిన్నోనిపల్లి గ్రామస్తుల వినతి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మహిళా సంఘాల ద్వారా నిధులు మంజూరు చేయించాలని అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు ని గట్టు మాజీ ఎంపీపీ.జె.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నోనిపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజూరూ అయిన 132 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించుకోవడానికీ స్వయం సహాయక మహిళా సంఘాల ద్వార ప్రతి లబ్దిదారుడికి 2 లక్షల రూపాయలు మంజూరూ చేయాలనీ అదే విధంగ గ్రామానికీ సిమెంట్ ఇటుక తయారీ కేంద్రాన్ని ,మరియు సెంట్రింగ్ షాప్ సిమెంట్ దుకాణాలు ఏర్పాటు కు మహిళా గ్రూపుల ద్వారా నిధులు మంజూరు చేయించాలని కోరారు. గ్రామస్తుల సమస్యకు స్పందించిన అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు ఎల్డీఎం. శ్రీనివాసరావు మహిళా సంఘాల ద్వారా నిధులు మంజూరుకు బ్యాంకు అధికారులతో మాట్లాడాలని కోరినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నోనిపల్లి గ్రామ నాయకులు శ్రీనివాసులు,రామచంద్ర గౌడ్ ,కుమార్,తిమ్మ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ ,వెంకటేష్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## బంధువుల ఇంటికి వచ్చి అదృశ్యమైన విద్యార్థిని

**రేవల్లి మేజర్ న్యూస్** : గొల్లపల్లి గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చిన బొచ్చు నందిని అనే విద్యార్థిని కనిపించకుండా పోయిన ఘటన సోమవారం జరిగింది. రేవల్లి ఎస్ ఐ రజిత తెలిపిన వివరాల మేరకు కొల్లాపూర్ గ్రామానికి చెందిన బొచ్చు సుభద్ర కు భర్త రాములు గతంలో చనిపోవడం జరిగింది. వారికి నందిని అనే 18 సంవత్సరాల ఒక కూతురు ఇంటర్ రెండవ సంవత్సరం కొల్లాపూర్ ప్రభుత్వ కాలేజీ చదువుతున్నది, కాగా గత కొన్ని రోజుల కింద వారిద్దరూ గొల్లపల్లి గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చారు. అయితే సోమవారం తల్లి, కూతురు ఇంటి దగ్గరే ఉన్నారు, కానీ మద్యాహ్నం బయటకి వెళ్లిన నందిని ఇంటికి రాలేదు, కూతురు ఇంటికి రాకపోవడం తో సుభద్ర గ్రామంలో తెలిసిన వాళ్ళ ఇండ్లలో, చుట్టుపక్కల ఇళ్లలో, బంధువుల ఇళ్లలో ఎంత వెతికిన ఆమె ఆచూకీ దొరకక పోవడంతో మంగళవారం సుభద్ర రేవల్లి పోలీస్ స్టేషన్ లొ పిర్యాదు చేశారని తెలిపారు.సుబద్ర పిర్యాదు మేరకు రేవల్లి ఎస్.ఐ రజిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### - ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్




**కృష్ణ మేజర్‌న్యూస్:** పిల్లలుచదువుల్లో రాణించాలంటే విద్యలో ఉపాధ్యాయుల తర్వాత తల్లిదండ్రులు ఇంటి దగ్గర ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఆనంతరం తల్లిదండ్రుల సమక్షంలో తరగతి వారిగా విద్యార్థులచేత తెలుగు, ఆంగ్లం,గణితంలో కృత్యాలు చేయించి చదివించారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన అండర్ 8 విభాగంలో లాంగ్ జంప్, రన్నింగ్ ,టెన్నిస్ బాల్ త్రో లో విద్యార్థి ఎరుకలి నవీన్ కుమార్ ప్రతిభ కనబరిచి మెడల్స్ ,ప్రశంస పత్రాన్ని అందుకొని, మొదటి స్థానాన్ని పొందినట్లు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఆనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం , తల్లిదండ్రులు విద్యార్థిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, అమృత ,అశోక్ ,మాధవిలత, ప్రియాంక ,సుప్రజ ,స్వీపర్ రేణుక, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యామల పార్థివదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన ఎర్వ సాయి యాదవ్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అప్పయిాపల్లి కీర్యతాండకు చెందిన లావుడియా శ్యామల మృతి చెందిన విషయం తాండ వాసుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎర్వ సాయి యాదవ్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మంగళవారం రోజున ఇంటికి చేరుకొని మృతి దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఎర్వ సాయి యాదవ్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ ఈ-కేవైసీ చేసుకోవాలి : తహసిల్దార్ శ్రీనివాస్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** రేషన్‌షాపుల ద్వారా బియ్యం పొందాలనుకునేవారు కుటుంబ సభ్యులందరూ ఈ కేవైసీ చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ షాప్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రేషన్ షాపుల ద్వారా బియ్యం పొందాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేసుకోవాలని,వయస్సు 80సంవత్సరాల పైబడిన వారు ఓటిపిల ద్వారా,5సంవత్సరాల కంటే చిన్నవారు తల్లిదండ్రుల ద్వారా ఈ కేవైసీని పొందాలని,లేనియెడల వారి రేషన్ బియ్యం నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు"మన ఇసుక వాహనం"

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు"మన ఇసుక వాహనం"పథకం ద్వారా ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ఇందుకు సంబంధించిన ఆన్లైన్లో ఇసుక కోసం దరఖాస్తు చేసుకోవాలని,జిల్లాలో ప్రభుత్వం గుర్తించిన"ఇసుక రీచ్"నుంచి ఉచితంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రోసిడింగ్,ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఇచ్చి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

### అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గాన్ని ఎవరు ఎంత అభివృద్ధి చేశారో తేల్చుకునేందుకు దేవర్ కద్ర సెంటర్లో చర్చకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చర్చకు రావాలని అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కందూరు నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. 18 నెలలుగా దేవరకద్ర అభివృద్ధి కుంటుపడిందని, జీఎంఆర్ గఫ్లత్ గా గెలిచారని ఆల వెంకటేశ్వర్ రెడ్డి విమర్శించడం సోచనీయమని అన్నారు. ఆల వెంకటేశ్వర్ రెడ్డి గఫ్లత్ గా రెండుసార్లు గెలిచి అప్పుల స్థాయి నుండి కోట్లకు పడగెత్తాడని ఇసుక, మొరం, చెరువులలో మట్టి, కాంట్రాక్టులు, కమిషన్లు తదితర అవినీతి పనులు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తే తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని బుద్దారం గ్రామానికి చెందిన పానుగంటి దానయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎస్ శ్రావణ్ కుమార్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పానుగంటి ఓంకార్ పానుగంటి శివ ఏసి మోని శేఖర్ పుల్యా నాయక్ రాచాల శీను పానుగంటి రాము లచ్చ గౌడ్ కురుమయ్య అశోక్ శివాజీ మై బూస్ లోకేష్ శివ ప్రసాద్ నరసింహ రాములు తదితరులున్నారు.

## కాంగ్రెస్ యువత గ్రామకమిటీ ఎన్నిక



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు గున్నాల నీలకంఠ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాలలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది.మంగళవారం మండల పరిధిలోని ఊరంచు తండా యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా వినోద్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నీలకంఠ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో యువజన కాంగ్రెస్ నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, గోపాల్, సేవియ, దశరథ్ శంకర్, రాంజీ, బాలస్వామి, రఘు, మోహన్, హరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకోసమే వాహనాల తనిఖీలు

### - గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** నేరాల నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు సంఘాల పార్కు దగ్గర గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విష్ణు, రమేష్, రామకృష్ణ, శీను, సుధాకర్,సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** 8 గంటల పనికి బదులు 10 గంటల పని వేళల సమయాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ 282 జీవో విడుదల చేసిందని దీనికి నిరసనగా కల్వకుర్తి లోని అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో జీవో పత్రాలను దహణం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ మోడీ యొక్క కార్మిక వ్యతిరేక విధానాలకు, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని నిరసనగా జులై 9న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెకు కాంగ్రెస్ %×చీఖజ% మద్దతు ఇస్తూ దొడ్డి దారిన జీవో నెంబర్ 282 ను కార్మిక శాఖతో విడుదల చేయించటం ఎంతవరకు సమంజసమని అన్నారు. జీవో నెంబర్ 282 వెంబడే వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే కార్మిక వర్గం అంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై పోదాం హమాలిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. బాలయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు%జ%. బాలరెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్మిక నాయకులు పి. నరసింహ నాయకులు కృష్ణ నరేష్ పర్వతాలు యాదయ్య బీరయ్య ఉన్నారు.

## పాలమూరు రెడ్డి సేవ సమితి ద్వారా పేద విద్యార్థికి ఆర్థిక సహాయం




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్న పాలమూరు రెడ్డి సేవ సమితి ద్వారా పేద విద్యార్థికి బిటెక్ చదువు కోసం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి విద్యార్థులతో పాటు ఇతర వర్గాల పేద విద్యార్థులకు కూడా సేవ సమితి నుంచి సహాయం అందిస్తున్నామని, ఇందులో భాగంగానే బండమీదిపల్లి గ్రామానికి చెందిన యం. భాస్కర్ భాగ్య దంపతుల కుమార్తె అర్చన ఉన్నత చదువుకోసం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అలాగే గతంలో సేవా సమితి నుండి ఆర్థిక సహాయం పొందిన తిమ్మాజీపేట మండలం, అవంచ గ్రామానికి చెందిన పేద విద్యార్థి బీసం మనోహర్ రెడ్డి తన చదువు ముగించుకుని ఉద్యోగం లో చేరిన సందర్భంగా తన వంతు సహాయంగా పేద విద్యార్థులకు సహాయం చేయాలని తిరిగి సేవా సమితి కి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, సభ్యులు పరమేశ్వర రెడ్డి మనోహర్ రెడ్డి ని అభినందించారు.

## శ్రమజీవుల పక్షపాతి సిపిఐ




**గోపాలపేట మేజర్ న్యూస్ :** శ్రమజీవుల పక్షపాతి అని నిస్వార్థంగా పేదల సంక్షేమ అభివృద్ధి హక్కుల కోసం పోరాడుతుందని వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ అనపర్తి పట్టణ సహకార దర్శి గోపాలకృష్ణులు అన్నారు మండల కేంద్రంలో సిపిఐ 16వ మండలం మహాసభలు గోపాలకృష్ణ ఆదర్శంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ వందేళ్ళ శ్రమజీవుల దోపిడీకి వ్యతిరేకంగా వారి సంక్షేమ అభివృద్ధి కోసం పోరాడుతుందన్నారు కమ్యూనిస్టులు మాత్రమే నిస్వార్థంగా పేదల సంక్షేమ అభివృద్ధి హక్కుల కోసం పోరాడుతాయన్నారు అధికార ఉన్నా లేకపోయినా సిపిఐ ప్రజల మధ్యన ఉంటుందని ప్రజల కోసం పనిచేస్తుంది అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున అన్నిచోట్ల సిపిఐ పోటీ చేయాలన్న అన్నారు ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న సిపిఐని గ్రామ గ్రామాన బలోపేతం చేసి ఆదరించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రయ్య నాయకులు మంకలి శాంతయ్య కురుమూర్తి బుచ్చన్న తహర్నియా రహీం వీ కుర్మయ్య చిన్నయ్య బండలయ్య కావల శ్రీనివాసులు తదితరులున్నారు.

### ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోఎబివిపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జాతీయ విద్యార్థి సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎబివిపి రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్, నగర అధ్యక్షులు అంజిరెడ్డి మాట్లాడుతూ... అతి తక్కువ మందితో ప్రారంభమైన విద్యార్థి పరిషత్ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుందన్నారు. ఈ దేశం కోసం స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది చనిపోతే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 42మంది కార్యకర్తలు జాతీయ జెండా కోసం ప్రాణాలు అర్పించిన వారు విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మాత్రమేనని అన్నారు. ఇందిర గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ఉద్యమం చేసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది నా రక్తం నా తెలంగాణ పేరుతో ఒకేరోజు ఇరవై వేల మంది విద్యార్థులతో రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి సభ్యులు,నవీన్, అనిల్, శంకర్ సాయి కిషోర్, నవీన్ గౌడ్, అక్షయ్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### బాలిక కుటుంబానికి ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ మూడవ వార్డు, తిలక్ నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన కప్ప అంజి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బర్లదే కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంగా 5వేల రూపాయల నగదు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, మహేష్ తదితరులు ఉన్నారు.

### ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం





**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పొలికిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ఎం ఈశ్వర చారి మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ వారి యొక్క పిల్లల్ని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి హోంవర్క్ ను ఇంటి దగ్గర పూర్తి చేసేటట్లుగా తల్లిదండ్రులు పరిశీలించాలని కోరారు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి ప్రతి ఒక్కరు తప్పకుండా రావాలని కోరారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి ఉపాధ్యాయులు నాగేంద్రం కవిత తేజ ఈశ్వర్ గౌడ్ స్వామి రాజశేఖర్ తల్లిదండ్రులు ఉన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తులు టేకు చెట్ల నరికివేత



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు టేకు చెట్లను నరికిన సంఘటన కలకలం రేపింది. వివరాల్లోకెళితే చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎత్తం హుస్సేన్ అనే రైతుకు వ్యవసాయ భూమి లక్ష్మాపూర్ దగ్గర ఉన్నది. ఇట్టి భూమిలో టేకు వృక్షాలను పెంచుతున్నారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు టేకు చెట్లను నరికి తీసుకువెళ్లారని తెలిపారు. టేకు వృక్షాలను నరకడం వలన 50000 ఆర్థిక నష్టం జరిగిందని వాపోయారు. లక్ష్మాపూర్ గ్రామం అతి సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలంలో చెట్లను నరికిన వ్యక్తులను గుర్తించి చట్టపరంగా శిక్షించాలని పెద్దకొత్తపల్లి పోలీసులను కోరారు. అధికంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థుల బాధ్యత

**- విష్ణు వర్ధన్ ప్రాంత సహ సంఘటన కార్యదర్శి**




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాలమూరు నగరంలో మహా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగరంలో ఉన్న అన్ని కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత సహ సంఘటన కార్యదర్శి ఆర్.విష్ణు వర్ధన్ మాట్లాడుతూ ,1949 జులై 9 నాడు ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థిని విద్యార్థులతో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడింది. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుంది అలాగే ఈ దేశం కోసం స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది చనిపోతే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా దేశం కోసం 44మంది కార్యకర్తలు జాతీయ జెండా కోసం తుపాకీ గుండుకు గుండెను అడ్డుపెట్టి జాతీయ వాదం కోసం ఆర్ ఎస్ యు గుండాలకు వ్యతిరేకంగా పోరాడి భరతమాత కాళ్ళ దగ్గర పుష్పాంజలి లాగా వాళ్ళ తలలను సమర్పించారని విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మాత్రమే ఈ దేశం కోసం ఏత్యాగానికైనా వెనుకాడరు అని అలాగే ఇందిర గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఎమర్జెన్సీ వ్యతిరేకంగా ఉద్యమం చేసింది. అస్సాం రాష్ట్రంలోకి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబాటు దారుల వస్తే సేవ్ అస్సాం ,సేవ్ ఇండియా .సేవ్ టుమారో- నినాదం తో అస్సాం కి చొరబాటు దారులు రాకుండా ఉద్యమం చేసింది విద్యార్థి పరిషత్ మాత్రమే అని అలాగే కేరళ రాష్ట్రంలో జాతీయ వాదుల మీద దాడి జరిగితే చలో కేరళ పేరుతో లక్షమంది పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కేరళ ముఖ్యమంత్రి నియోజకవర్గం లో ర్యాలీ తీసి కేరళలో వున్న జాతీయ వాదులకు మేము అండగా వున్నాం అని చాటి చెప్పడం జరిగింది. ఆర్టికల్ 370 రద్దు చేయడంలో ఎన్నో ఏళ్లుగా ఎబివిపి ఉద్యమం ఫలితంగా రద్దయ్యింది నేడు అక్కడ వున్న ప్రజలు స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నారు అని, విద్యా జాతీయకరణ కావాలని ఆనాడు గోడ మీద రాసిన రాతలు నేడు పార్లమెంట్ లో చట్టమై అమలులోకి వచ్చి నూతన జాతీయ విద్యా విధానం ప్రారంభం అయ్యింది. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది. నా రక్తం నా తెలంగాణ పేరుతో ఒకేరోజు ఇరవై వేల మంది విద్యార్థులతో రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ రణభేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఉద్యమం లో ఎంతో మంది విద్యార్థులు చనిపోతుంటే ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని బ్రతికి వుండి ఆకుపచ్చని తెలంగాణ హరిత తెలంగాణ చూడాలని నా తెలంగాణకు హరితహారం పేరుతో ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటడం జరిగింది. అంతేకాదు ప్రతినిత్యం విద్యార్థులలో వుంటు ఎటువంటి సమస్య వచ్చినా విద్యార్థి పరిషత్ పరిష్కరిస్తుందని అలాంటి విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అందరికీ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థులుగా మన అందరి కర్తవ్యం అని విద్యార్థి పరిషత్ ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని ఈ దేశం కోసం పనిచేసే విద్యార్థి పరిషత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విభాగ్ సంఘటన కార్యదర్శి నవేంద్ర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ, రాష్ట్ర కార్యసమితి సభ్యురాలు సౌమ్య, జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, నగర కార్యదర్శి శివ, సాయి, శ్రావణి,శివాణి, అరుణ్,వరుణ్, జయశ్రీ, సుష్మా,ఉదయశ్రీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు వార్ల వెంకటయ్య**



**చారకొండ మేజర్‌న్యూస్:** ఆగస్టు 1, 2 తేదీలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో జరిగే జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు వార్ల వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, ప్రజా ప్రయోజనాలపై ప్రథమ స్థానం ఇస్తూ ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐ కి ఉందని అన్నారు. దేశంలో బ్యాంకులో జాతీయ కరణ, రాజభరణాల రద్దు, భూసంస్కరణల చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, అటవీ హక్కుల చట్టం, కార్మిక హక్కుల చట్టాలు తీసుకురావడంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సిపిఐ పార్టీ నాయకత్వం వహించి పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీదని అన్నారు. ప్రస్తుత నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంతంలో కరువుతో ప్రజల ఆకలి చావులకు గురవుతు పక్కనే కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతున్న సాగు, తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా వాటిని అమలు చేయాలని ప్రజలు ఎక్కడ దృష్టి కేంద్రీకరిస్తారని ప్రజల దృష్టి మళ్లించేందుకు మతం పేరుతో, భక్తి పేరుతో దేశ ప్రజలను మధ్య పెట్టే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి వాళ్ళ నోరు మూయించి నియంత ధోరణి నేడు సాగుతున్న తరుణంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తునే ఉందని అన్నారు. నూతనంగా ఏర్పడిన నాగర్ కర్నూల్ జిల్లాలో లభ్యమవుతున్న ముడి సరుకులు ఉపయోగించి పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిపిఐ మరిన్ని పోరాటలకు రూపకల్పన చేసుకొనుటకు కల్వకుర్తి పట్టణంలో ఆగస్టు 1,2 న నిర్వహించే సిపిఐ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మహాసభలకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహా హాజరవుతారని తెలిపారు. అంతకముందు సిపిఐ మూడవ మహాసభల వాల్ పోస్టరును విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి ఏసోరపు అశోక్ గౌడ్, నాయకులు మద్ది నారాయణరెడ్డి, జెల్ల బాలయ్య గౌడ్, మొగిళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- టియుసిఐ రాష్ట్ర కోశాధికారి ఎస్ కిరణ్**



**మక్తల్ మేజర్ న్యూస్ :** నేడు జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ రాష్ట్ర కోశాధికారి ఎస్ కిరణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (అనుబంధం టి యు సి ఐ) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర కోశాధికారి ఎస్ కిరణ్ మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని.కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోసం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత ఆ సంఘటిత రంగంలో ఉన్నా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్ ని అమలు చేస్తామని బాటంగా ప్రకటించి అమలు పూలుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చింది. రాత్రి షిఫ్టులో మహిళలు పనిచేయాలని నిర్ణయించింది, దేశంలో అనేక రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కూడా సాగుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినంతన చేశారు. ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికుల ఐక్యంగా ఉద్యమం చేయాలని వారు పిలుపునిచ్చారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ఉంటే కుటుంబాలు గడవడం గడ్డు పరిస్థితిగా ఉంది. వర్షాకాలం సీజన్ కాబట్టి గ్రామపంచాయతీ కార్మికులు లేకుంటే గ్రామాలు పరిశుభ్రంగా ఉండవు ప్రజలు అనారోగ్యాలతో తీవ్ర ఇబ్బందులు పడతారని వారు ఆరోపించారు. కావున గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో టియుసిఐ గొల్లపల్లి రాజు, జి క్రిష్ణయ్య, బండారి మల్లేష్, నరేందర్, రాయకూడ అంజి, బండారి బాలు, జగ్గలి బాబు, అంజన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మధుసూధనరెడ్డి మీద అసూయతో అక్కసుతో మాట్లాడుతున్న మాజి ఎమ్మెల్యే ఆల



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రెస్మీట్లో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ మంచి చేస్తున్న దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి చూసి అసూయతో అక్కస్సు తో మాజీ ఎమ్మెల్యే గఫ్లత్ మాటలు మాట్లాడుతున్నాడు. గఫ్లత్ అంటే నిర్వచనం బి ఆర్ యస్ వాళ్లు 10 సంవత్సరాలు చేసింది గఫ్లత్ పనులు ఎవరు కూడా చేయలేదు సరళ సాగర్ ప్రాజెక్టు తెగిపోతే బాధపడాల్సింది పోయి ఇసుక అమ్ముకోవచ్చని గఫలత్ పని చేశారు, కర్వేన ప్రాజెక్టులో అడ్డగోలుగా సంపాదించి హైదరాబాదులో 100 కోట్ల ఇల్లు కట్టుకోవడం గఫలత్ పని , ఇలా చెప్పుకుంటూ పోతే మీరు 10 సంవత్సరాలలో మీ ప్రభుత్వనికి గఫ్లత్ ప్రభుత్వమని పేరు వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గంటలలో భాగంగా అన్ని గ్యారెంటీలను అమలు చేయడం జరిగింది. ఒకసారి బస్సు ఎక్కి మహిళలను అడగండి, రైతుల దగ్గరికి వెళ్లి రైతులు అడగండి, ఇద్దరమ్మా లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి వెళ్లి అడగండి, 200 యూనిట్లలోపు కరెంటు వాడుతున్న లబ్ధిదారులు అడగండి, రైతు భరోసా రైతుబంధు ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని లేదా ప్రజలు మిమ్ములను పల్లెల్లో మరి పట్టణంలో మిమ్మల్ని తిరగనవ్వరు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ,%చీజీ%. బోయజ్, వనపర్తి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి. జె బాబు, మాజీ ఎంపీటీసీ శరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, నరేందర్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంద వెంకటేష్, మోహన్ రెడ్డి, గంత రమణ, రమేష్ నవీన్ రెడ్డి,దిలీప్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి,వెంకటేష్, సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవాజ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### - రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి.

### - ప్రజా సంఘాల నాయకులు.




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఈనెల 13, 14వ తేదీల్లో గద్వాల పట్టణంలో జరుగనున్న ఆవాజ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు గద్వాలలోని పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం సాయంత్రం పోస్టర్లను ఆవిష్కరించారు. మైనార్టీల హక్కుల కోసం లౌకికవాద పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య విలువల కోసం జరుగుతున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గత వారం రోజులుగా వివిధ పార్టీల నాయకులు ఆయా ప్రజా సంఘాలు ఆవాజ్ కమిటీకి మద్దతు ప్రకటిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన గద్వాల పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం తేరు మైదానంలో బహిరంగ సభ ఉంటుందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆవాస్ కమిటీ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాస్వామిక వాదులు మైనార్టీలందరూ పెద్ద ఎత్తున కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ పార్టీల ఇంచార్జీలు హాజరుకానున్నారని,పెద్ద ఎత్తున జరగనున్న సభకు అధిక సంఖ్యలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్,అతికుర్ రెహమాన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, జేఏసీ మధుసూదన్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరి ముహమ్మద్ రహమతుల్లా, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, టవర్ మక్బూల్,గట్టు నరసింహులు, ఉప్పేర్ నరసింహ,కొత్తపల్లి సుబాన్,ఇక్బాల్, కృష్ణయ్య,యూనుస్, ఏజస్ ,మొహమ్మద్,మాజ్,నవాజ్, తోఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడంలో ఔషధాల గోరింటాకు

## - వైభవంగా ఆషాడమాస గోరింటాకు సంబరాలు



**లింగాల, మేజర్ న్యూస్:** గోరింట పూచింది కొమ్మా లేకుండా ఈ పాట విన్న ప్రతిసారి మనసంతా పరవశించిపోతుంది. ఆషాడ మాసంలో అతివల అరచేతులకు, కాళ్లకు గోరింటాకు పెట్టుకుంటే ఐదవతనమని ముత్తైదువుల నమ్మకం. కొత్తగా పెళ్లయిన యువతులు ఆషాడంలో గోరింటాకు పెట్టుకునే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.ఆషాడంలో ప్రతి ఆడపిల్ల తమ చేతులకు, కాళ్ళకి అందంగా గోరింటాకు పెట్టుకునే సాంప్రదాయం కొనసాగిస్తూ లింగాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మహిళలు సామూహికంగా గోరింటాకు సంబరాలను వైభవంగా జరుపుకుంటున్నారు. లింగాలలోని కోదండ రామస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసి గోరింటాకు సంబరాలలో మహిళలు, యువతులు, బాలికలు పాల్గొని గోరింటాకు చేతులపై అలంకరించుకొని పార్వతి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి తదుపరి గోరింటాకు సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఆషాడ మాసంలో గోరింటాకు విశిష్టతను వివరించారు లేత గోరింటాకు కొసి మెత్తగా రుబ్బి పెట్టుకుంటే బాగా పండుతుందని,ఎర్రగా పండితే మురిసిపోతారు. ఇది అందంగా కనిపించేందుకు కాదు దీనివల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఆషాడమాసంలో ఈ గోరింటాకు పెట్టుకోవడానికి ఒక ప్రత్యేకత ఉంది. వేసవి నుంచి ఒక్కసారిగా వాతావరణ మారిపోయి అంతా చల్లగా మారిపోతుంది. వర్షాలు ఎక్కువగా పడటం వల్ల వాతావరణం చల్లబడుతుంది. కానీ ఒంట్లో వేడి అలాగే ఉంటుంది దాంతో చికాకు వేస్తుంది. గోరింటాకు వేడిని తగ్గించే అద్భుతమైన గుణం ఉంటుంది. రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్య ప్రధంగా రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఈ సమయంలో గోరింటాకు పెట్టుకోవాలని మన పెద్దలు సూచిస్తుంటారు. మన పెద్దలు చెప్పినట్లే ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అందుకే అమ్మాయిలంతా ఈ సమయంలో గోరింటాకు పెట్టుకుంటారు. ఆషాడ మాసంలోనే ఎందుకు? ఆషాడంలో కొత్త పెళ్లికూతుళ్లు తమ పుట్టింటికి చేరుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. గోరింటాకు పెట్టుకుని అది ఇచ్చే రంగును చూసి మురిసిపోతూ వారి తమ సౌభాగ్యాన్ని గుర్తు చేస్తుంది. పుట్టింట ఉన్న మనసు మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది. వీళ్ళకి గోరింట పెట్టుకోవడం వల్ల కంటికి అందంగా కాకుండా గోరుచుట్టు వ్యాధులు రాకుండా కాపాడుతుంది. గోరింటాకు పండడం అనేది మగువ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి అందంగా ఉన్న అమ్మాయికి చక్కని భర్త వస్తాడని అంటుంటారు. గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యానికి మంచిది.



గోరింటాకు ఎర్రగా పండాలంటే చిట్కాలు గోరింటాకు మెత్తగా రుబ్బిన తర్వాత అందులో నిమ్మరసం కలపాలి. వీటితోపాటు గోరింటాకు రుబ్బేటప్పుడు కొద్దిగా చింతపండు వేసిన మంచి ఉపయోగం ఉంటుంది. గోరింటాకు పెట్టుకున్నాక అది పూర్తిగా చేతిపై ఎండిపోయిన, రాలిపోయిన స్థితిలోకి వచ్చాక తీసివేయాలి. అప్పుడే శుభ్రం చేసుకోకుండా కనీసం అరగంట అయినా ఉంచుకొని ఆ తర్వాత శుభ్రం చేసుకోవాలి. కొద్దిగా వెనిగర్ లేదా ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె పోసుకొని చేతులకు రాసుకుంటే ఎర్రగా మెరిసిపోతూ కనిపిస్తుంది. గోరింటాకులో సౌందర్య సాధనంగానే కాదు ఔషధ గుణాలు కూడా... కాళ్లు, చేతులు అధికంగా నీటిలో నానడం వల్ల పుండ్లు పడుతుంటాయి. అలాంటప్పుడు గోరింటాకును పెట్టుకోవడం వల్ల పుండ్లు తగ్గుతాయి. నువ్వుల నూనెలో గోరింటాకు వేసి మరిగించి తలకు రాసుకుంటే తలనొప్పి, వెంట్రుకలు తెల్లబడటం తగ్గుతుంది. యుర్వేదంలో గోరింటాకును నోటి పూతకు, చర్మ కాలేయ, గనేరియా వంటి రోగాలకు ఔషధంగా వాడుతారు. కీళ్ల నొప్పులు, వాపులు ఉన్న వారు గోరింటాకు నూనెపై పూతగా వాడితే మంచి గుణం కనబడుతుంది. గోరింటాకు చెట్టు ఆకును రుబ్బి దానిని కాలిగోళ్లు, చేతి గోళ్ల చుట్టూ రెండు, మూడు గంటలు నాని, ఆరిన తర్వాత తీసివేస్తే అది ఎర్రగా పండుతుంది. ఆకును గోళ్లకు పెట్టుకోవడం వల్ల, ఆకు రసం వల్ల గోళ్లు పుచ్చిపోకుండా, పాడై పోకుండా గోళ్లకు, వేళ్లకు ఏ విధమైన అంటువ్యాధులు సోకకుండా రక్షిస్తుంది. గోరింటాకు పొడిని నూనెలో కలిపి వడకట్టి ఆ నూనెను తలకు రాసుకుంటే తెల్ల జుట్టు కూడా నల్లబడుతుంది. కళ్ల మంటలు తగ్గుతాయి. ఒక టీ స్పూన్ గోరింటాకు పొడిని నిమ్మరసంతో కలిపి ప్రతి రోజు తాగితే రక్తం శుభ్రపడి చర్మంలో మెరుగు వస్తుంది. కృత్రిమ గోరింటాకు పొడిని వాడటం కంటే సహజమైన గోరింటాను వాడటం ఎంతైన మేలు. గోరింటాకుతో ఆరోగ్యంతోపాటు అందం కూడా సొంతమవుతుంది.

# జ్యోతి ప్రజ్వలనతో ప్రతిభకు పురస్కారం కార్యక్రమం ఘనంగా ప్రారంభం

### - ముఖ్య అతిథులుగా హాజరైన10వ బెటాలియన్ కమాండెంట్ జయరాజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ భాష




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష విద్యార్థినిలకు నగదు పురస్కారాలను అందజేసిన కమాండెంట్ జయరాజ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల, కాలేజీల అధ్యాపక బృందాలకు, శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేసిన ముఖ్య అతిథుల తో పాటు జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ నేతలు చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన జై నడిగడ్డ యువత టీంకు ప్రశంసలు తెలిపిన ముఖ్య అతిథులు డాక్టర్ ఆంజనేయ గౌడ్ స్థాపించిన జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రతిభకు పురస్కారం ఎంతో అభినందించదగ్గ విషయమని చాలా చక్కటి కార్యక్రమాన్ని తీసుకున్నారని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన 10 బెటాలియన్ కమాండెంట్ జయరాజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాషలు జై నడిగడ్డ యువత జిల్లా కమిటీని అభినందించారు. గద్వాల పట్టణంలోని ఎం ఏ ఎల్ డి డిగ్రీ కళాశాల ఆడిటోరియం వేదికలో మంగళవారం జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్, డిగ్రీలో ప్రతిభ కనబరిచిన టాపర్లను ఘనంగా సన్మానించి విద్యార్థుల వారీగా శాలువాతో సన్మానించి మెమెంటోలను ముఖ్య అతిథుల చేత అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పదవ బెటాలియన్ కమాండెంట్ జయరాజ్ మాట్లాడుతూ. విద్యార్థులు చదువుకుంటేనే వారి భవిష్యత్తు బాగుంటుందని ప్రతి విద్యార్థి ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును ఆపకుండా ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. నేను కూడా చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలు పడి చదువుకొని ఈరోజు ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు తెలిపారు. తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకుని విద్యార్థులు చదువుకొని ముందుకు సాగి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన విద్యార్థులకు




సూచించారు. విద్య లేనివాడు ఏమీ చేయలేడని ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. కమాండెంట్ స్వతహాగా ముగ్గురు విద్యార్థినులకు నగదు బహుమతులను అందజేశారు. వ్యసనాలకు బానిసలు కావొద్దు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కలందర్ భాష విద్యార్థులు మత్తు పదార్థాలకు దురలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. ఇంటర్మీడియట్ దశనుండే విద్యార్థులకు జీవితంలో స్థిరపడే అవకాశాలు మొదలవుతాయని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి చక్కటి ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగాలని కోరారు. సెల్ఫోన్ల మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోకుండా ఫోన్లను మంచి కోసం వినియోగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ చాలా చక్కటి కార్యక్రమాన్ని ఎంచుకొని నిర్వహించడం అభినందన విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్ పల్లె రాజు, మాజీ జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ ముదిరాజ్, బీసీ శ్రీనివాసులు, బీచుపల్లి అంజి ముదిరాజ్, జూనియర్ కళాశాల అధ్యాపకులు మహేందర్, రామాంజనేయులు గౌడ్, నాయకి రాముడు, జే ఎన్ వై సభ్యులు వీరేష్, తిమ్మప్ప, నరసింహులు గౌడ్, రమేష్ గౌడ్, ఈరన్న గౌడ్, మధు గౌడ్, గట్టున్న నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ రోడ్డును నాణ్యతగా నిర్మించి వేగవంతంగా పూర్తి చేయాలి

- రూ : 5.75 కోట్ల నిధులు మంజూరు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం నుంచి చందాపూర్ గ్రామానికి వెళ్ళే బీటీ రోడ్డు పనులను నాణ్యతగా వేగంగా నిర్మించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భూమి పూజ చేశారు ఎంఎంఆర్ నిధుల నుంచి 5 కోట్ల 75 లక్షల రూపాయలతో వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యవంతంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటిలో సైతం రవాణా సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించి మంజూరైన ఇండ్లను త్వరగా నిర్మించుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నారాయణపేట మండ లంలోని జాజాపూర్ గ్రామం లో బేస్ మెంట్ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు తొందరగా ఇండ్లు నిర్మించుకుంటే డబ్బు లు కూడా ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. అధి కారులు సైతం లబ్ధిదారులను ఒకటి రెండు సార్లు కలిసి ఇండ్ల నిర్మాణాలను వేగిరం చేయించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుక సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, ఏ ఈ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి బోనస్ డబ్బులు జమ అయ్యేనా.!

- బోనస్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు రైతులు



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండలంలోని రైతాంగం యాసంగిలో సాగుచేసిన వరి పంటను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించారు. రైతుల పండించిన సన్న రకం వడ్లకు బోనస్ అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి నెల రోజులు దాటిన వాటికి సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాలో జమ కాలేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పాతపాలెం గ్రామానికి చెందిన ఔరంగారావు అనే యువరైతు తాను పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రాలో విక్రయించాడు తనకు సంబంధించిన 45 క్వింటాలకు 500 చొప్పున 22,500 రూపాయలు బోనస్ కింద ప్రభుత్వం నుంచి అందాల్సి ఉంది. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ పనులు మొదలయ్యాయి. ప్రభుత్వం రైతులకు వెంటనే బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని రైతులు కోరారు.

# అనుమతుల పేరిట... అక్రమ రవాణా

- 14 ట్రాక్టర్లకు పర్మిషన్....200 లకు పైగా తరలింపు
- కోయిల్ కొండలో.... ఆగని ఇసుక అక్రమ దందా
- తహసీల్దార్ ఆదేశాలు.... బేఖాతరు
- ఇసుక మాఫియాకు.... అధికారుల అండ దండలు
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కోయిల్ కొండ మండలంలో అనుమతుల పేరిట ఇసుక అక్రమ రవాణా దర్జాగా కొనసాగుతుందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. కోయిల్ కొండ మండలం పార్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఆచార్యపూర్ కొత్తూరు శివారు వాగు నుండి మంగళవారం 14 ట్రాక్టర్ల ఇసుకను తరలించేందుకు కోయిలకొండ తహసిల్దార్ రాజ గణేష్ అనుమతులు ఇచ్చారు. దీంతో రంగ ప్రవేశం చేసిన ఇసుక మాఫియా అనుమతుల పేరిట అక్రమ రవాణాకు తెర లేపింది. నిబంధనల ప్రకారం కేవలం 14 ట్రాక్టర్లకు మాత్రమే అనుమతి ఇవ్వగా, అదనంగా మరో 18 ట్రాక్టర్లును ఇసుక మాఫియా జోడించి మొత్తం 32 ట్రాక్టర్లతో ఆచార్యపూర్ వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించారు. అంతేకాకుండా మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మాత్రమే 14 ఇసుక ట్రాక్టర్లకు అధికారికంగా అనుమతులు ఇవ్వగా, మొత్తం 32 ట్రాక్టర్లు ఉదయం తొమ్మిది గంటల నుంచి ఈ ఇసుక అక్రమ రవాణాన్ని ప్రారంభించడం గమనార్హం.

**తహసీల్దార్ ఆదేశాలు....**బేఖాతరు. ఆచార్యపూర్ వాగు నుండి మంగళవారం 14 ట్రాక్టర్లకు ఇసుకను తరలించేందుకు కోయిల్ కొండ తహసిల్దార్ రాజ గణేష్ ఇచ్చిన అనుమతులను బేఖాతరు చేస్తూ ఇసుక మాఫియా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దాదాపు 200 ట్రిప్పులకు పైగా ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలించడం జరిగిందని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తహసిల్దార్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ ఇసుక మాఫియా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్కడే ఉన్న కొంతమంది రెవెన్యూ, పోలీస్ సిబ్బంది అబ్బే ఇవన్నీ మనకెందుకులే అని చూసి చూడనట్లు వ్యవహరించడం చూస్తే ఇసుక మాఫియాకు కొందరు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్పష్టమవుతుందని ఆయన విమర్శించారు. మొత్తం మీద కోయిల్ కొండ మండలంలో అధికారికంగా, అనధికారికంగా పగలు, రాత్రి అని తేడా లేకుండా ఇసుక మాఫియా ఇష్టానుసారంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ చిరస్థాయిగా నిలిచారు

- మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
- ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రైతాంగానికి ఎంతో మేలు చేశారని పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు, యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదోడికి ఉపయోగపడే పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అందులో భాగంగా ముఖ్యంగా అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి పేదోడి ముఖాల్లో చిరునవ్వును కలిగించిన మహానీయుడు వైయస్ఆర్ అని కొనియాడారు. సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా వైయస్సార్ నిలిచిపోయారని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా పాలనను ఆదర్శంగా తీసుకొని నేడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల హామీలను నెరవేరుస్తూ ప్రతిపేదోడికి అండగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత కేజీబీవీలో అధికారుల నిర్లక్ష్యం




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధి పామిరెడ్డి పల్లె సమీ పంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి కుమార్ ఆరోపించారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ బృందం మంగళ వారం కేజీబీవీ నీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆ విద్యాలయంలో విద్యార్థులకు సరైన బోధన వసతులు కల్పించడం లేదని, విద్యార్థుల పట్ల ఆ పాఠశాల ఉపాధ్యాయులు అసభ్యకరంగా మాట్లాడుతున్నారని సాయికుమార్ ఆరోపించారు. విద్యార్థులకు సరిగా భోజనం కూడా పెట్టడం లేదని, మంచినీటి సౌకర్యం కూడా లేదని పేర్కొన్నారు. కేజీబీవీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షుడు రాజేష్, నాయకులు అఖిల్, అరవింద్, విగ్నేష్, అఖిల్, నిజగుణ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757